నినాదం
నిఖార్సైన జర్నలిజం
ఆదివారం
11 ఆగస్టు 2024
తెలంగాణ ప్రాంతీయం



# బస్టాండు విస్తరణకు గ్రహణం

**విశాలమైన స్థలం ఉన్న విస్తరణకు నోచుకోని బస్టాండ్‌పై స్లాపు కొల్లగొట్టి రేకులు వేస్తున్నారు**

**తాత్కాలిక తడకల బస్టాండు ఏర్పాటు**

**1986 లో అప్పటి రవాణా శాఖ మంత్రి జానారెడ్డి, రాజేశం గౌడ్ ప్రారంభించారు**

**సుల్తానాబాద్, ఆగస్ట్ 10 (నినాదం న్యూస్):**
నాలుగు మండలాల కూడలి కావడంతో నిత్యం వందలాది ప్రయాణికులతో కలకలాడే సుల్తానా బాద్ బస్టాండ్ ఇక కల తప్పుతుంది. బస్టాండ్‌ను పైస్లాపు కొల్లగొట్టి రేకులు వేస్తున్నారని ప్రయాణికులు తెలంగాణ ఆర్టీసీ సంస్థపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 1986లో అప్పటి రవాణా శాఖ మంత్రి జానారెడ్డి, జి రాజేశం గౌడ్ ప్రారంభించారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా క్రితం నిర్మాణం చేపట్టిన బస్టాండ్ ప్రయాణికుల రద్దీతో విస్తరణ చేసి మరిన్ని ప్లాట్ ఫామ్‌లు ఏర్పాటు చేయవల సిన అవసరం ఉంది. కానీ ఉన్న బస్టాండ్ నే పై కప్పు కొల్లగొట్టి రేకులు వేయ డానికి ఆర్టిసి అధికా రులు సిద్ధమయ్యారు. అందులో భాగంగానే తడ కల బస్టాండ్ ఏర్పాటు



చేశారు. సుల్తానాబాద్ దినదిన అభివృద్ధి చెందు తూ మున్సిపాలిటీగా రూపాంతరం చెందింది. అన్ని ప్రాంతాలలో బస్టాండులను ఆధునీకరణగా అన్ని హంగులతో -మిగతా 2లో



# అధికారుల కనుసన్నల్లోనే ఇసుక దందా..?



**రాత్రివేళ లారీలలో అక్రమ ఇసుక తరలింపు**

**సుల్తానాబాద్, ఆగస్ట్ 10 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండలంలో ఇసుక మాఫియా ఇష్టా రాజ్యంగా ఇసుకడంపులుగా ఏర్పరచుకొని రాత్రి వేళల్లో లారీల్లోతరలిస్తూ కోట్లకు పరిగెత్తుతున్నారు. రెవెన్యూ, పోలీస్ అధికారులు దృష్టి సారించకపోవడంతో అక్రమార్కులు తమదైన శైలిలో అక్రమ దందాలు కొనసాగిస్తున్నారు. దీనికి తోడు అధికారులకు అమ్యమ్యాలు అందుతుండడంతో వీరి వ్యాపారం మూడుపువ్వులు,ఆరు కాయలు అన్నచందంగా నడుస్తున్నది. కొంత కాలంగా ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్నది. ఉదయం మానేరు వాగులో నుంచి ట్రాక్టర్ల ద్వారా గ్రామ శివారులోడంపు చేయడం, రాత్రి అయ్యిందంటే భారీ లారీల్లో రవాణా చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు చూసీ చూడనట్లు వ్య వహరిస్తుండడంతో ప్రభుత్వానికి లక్షల రూపాయల్లో -మిగతా 2లో

# భాస్కర్ వైద్య కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**ఆపరేషన్ లో పాల్గొన్న డాక్టర్స్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి - సిపిఎం డిమాండ్**

**చేవెళ్ల ఆగస్టు 10( నినాదం న్యూస్):**
దళిత మహిళ మృతినీ కారణమైన భాస్కర్ హాస్పిటల్ వైద్య కళాశాల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఎం చేవెళ్ల డివిజన్ కన్వీనర్ అల్లి దేవేందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మధ్యాహ్నం నియోజకవర్గంలోని మొయినాబాద్ మండల పరిధిలోని అమ్దాపూర్ గ్రామానికి చెందిన దళిత మహిళ దివ్యాంగురాలు అయిన మద్యపాగ సావిత్రి వయసు 32 సంవత్సరాలు వర్షంలో జారిపడి కాలు విరగడంతో భాస్కర్ ఆసుపత్రిలో చేరిందని అన్నారు. కాలుకు ఆపరేషన్ చేయాలని వైద్యులు నిర్లక్ష్యంగా ఎక్కువ డోస్ ఇవ్వడం వల్ల మహిళ చనిపోయిందని దళిత మహిళ చావుకు కారణమైన భాస్కర్ మెడికల్ కళాశాల యాజమాన్యంపై కలెక్టర్ డీఎంహెచ్వో కఠిన చర్యలు తీసుకోవాలని కళాశాల గుర్తింపు రద్దు చేయాలని ఆపరేషన్ లో పాల్గొన్న డాక్టర్లపై క్రిమినల్ కేసు నమోదు చేసి జైలుకు పంపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భాస్కర్ మెడికల్ కళాశాలలో తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు భాస్కర్ కళాశాలలో వైద్య విద్య ను అభ్యసిస్తున్నటువంటి విద్యార్థులతో చికిత్సలు చేయిస్తున్నారని సీనియర్ డాక్టర్ల పర్యవేక్షణ లోపంగా కనిపిస్తున్నాయని అన్నారు ప్రజల ప్రాణాలు అంటే లెక్క లేకుండా పోయిందని అన్నారు మృతి చెందిన మహిళకు చిన్నచిన్న పిల్లలు ఉన్నారని మహిళా చనిపోవడం వల్ల వారి భవిష్యత్తు అంధకారంగా మారుతుందని కాబట్టి మృతి చెందిన మహిళ కుటుంబానికి న్యాయం చేయాలని ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ డీఎంహెచ్ఓ గార్లు స్పందించి ఆసుపత్రిని తనిఖీ



చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆసుపత్రి ముందు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# సాంప్రదాయాలకు ప్రతీక బోనాల మహోత్సవం






# బస్టాండు విస్తరణకు గ్రహణం

(మొదటి పేజీ తరువాయి..)

నిర్మాణాలు జరుగుతున్న, సుల్తానాబాద్ బస్టాండ్ మాత్రం విశాలమైన స్థలం ఉన్న విస్తరణ నోచుకోక పోవడం ఈ ప్రాంత ప్రజలకు దురదృష్టకరంగా మారింది. ఎన్నో ఆదాయ వనరులు ఉన్న బస్టాండ్ ఆచరణలో మాత్రం నిర్లక్ష్యానికి గురికావడంతో ప్రజలు ఆర్టీసీ అధికారులు, స్థానిక ప్రజా ప్రతి నిధులపై మండిపడుతున్నారు. ఇంత విశాలమైన స్థలం ఉన్న నూతన బస్టాండు నిర్మాణం చేపట్ట కపోవడం ఏమి టి అని పలువురికి ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. పాత తాలూకా కేంద్రంగా దిన దిన అభివృద్ధి చెందుతు న్న సుల్తానాబాద్ మున్సిపాలిటీలో అన్ని హంగులతో నూతన బస్టాండు నిర్మాణం చేపట్టాలని అధికారులను, ప్రజా ప్రతినిధులను, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభా కర్ గౌడ్, ఐటి శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు సంబంధిం చిన జిల్లా అధికారులను ప్రజలు కోరుచున్నారు.

# గట్లనర్సింగాపూర్‌లో మృతుడి కుటుంబానికి పరామర్శ



**భీమదేవరపల్లి ఆగస్టు 10 (నినాదం న్యూస్)**
ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందిస్తూ దాతృత్వం చాటుకుంటున్న జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ తన సేవలతో ప్రజల మన్ననలు పొందుతున్నారు. శనివారం ఆయన సహకారంతో నడుస్తున్న పెద్ది వసంత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో ఇటీవల బొల్లంపల్లి పెద్ద రాములు మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పెద్ది వసంత గారి చారిటబుల్ ద్వారా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న పెద్ది వసంత ట్రస్ట్ సేవలు అభినందనీయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొల్లంపల్లి ప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లంపల్లి సంజీవ్, బొల్లంపల్లి ప్రకాష్, జక్కుల మచగిరి,బరిగే సాయిలు, చిలుక ప్రమోద్, చంద్రశేఖర్, బొల్లంపల్లి రంజిత్, సట్ల రాంబాబు, అంబాల రాజ్ కుమార్, బొల్లంపల్లి సుశాంత్, బొల్లంపల్లి కమలాకర్, బరిగే సంపత్, కత్తుల రవి, చిట్యాల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయిసేవాసమితి ఆధ్వర్యంలో యువతకు ఉచిత సూచనలు

**అల్వాల్, ఆగస్టు 10 (నినాదం న్యూస్):** ఆల్వాల్ వారిచే యువతకు తను సూచనలు అవగాహన కల్పించారు. యువత ముందు చూపు లేకుండా తొందరపడవద్దని సేవాభావంగా ఉండి ముందు పోవడమే లక్ష్యంగా ఎంచుకోవాలని పిలుపునిచ్చారు. నాయకత్వ పటిష్టతకు పాటుపడాలని బేధాభిప్రాయాలు లేకుండా సోదరభావంగా మెలగాలని అత్యవసర పరిస్థితులలో శ్రద్ధ వహించాలని పల సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రెసిడెంట్ సోమ సుందరం ,ఆల్వాల్ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ ఈశ్వర్ రావు, డిజాస్టర్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.



# సాంప్రదాయాలకు ప్రతీక బోనాల మహోత్సవం

**కోదాడ,ఆగస్టు 10 (నినాదం న్యూస్)**



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని ఎఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగే శ్రీశ్రీశ్రీ ఊర ముత్యాలమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం సందర్భంగా 24వ వార్డులో కోడి లక్ష్మయ్య నరసమ్మ ఇంటి నుంచి కోడి శివకు తొలి బోనం ఎత్తి అమ్మవారికి పట్టు చీర, పసుపు కుంకుమ, గాజులు, జల బిందెలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించి మాట్లాడారు. వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా వెయ్యి కండ్లతో కాపాడమని అమ్మవారిని మొక్కే పండుగ బోనాల ఉత్సవం అన్నారు. రేపు ఆదివారం నిర్వహించే బోనాల మహోత్సవాన్ని ప్రజలు ప్రశాంత వాతావరణం లో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల వేనారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, సీనియర్ నాయకులు చకిలం రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నమయ్య రాము, నాయకులు గుంటి సైదులు, మోర మల్సూర్, పబ్బు వెంకన్న, పెండ్యాల రమణ, మేడబోయిన సోమరాజు, కోలా లక్ష్మయ్య, యాదగిరి, నాగరాజు, సారగండ్ల రాములు, మెడబోయిన నాగరాజు, హరీష్,సాయి ముదిరాజ్, కృష్ణ, శబరి,మహేష్ తదితరులు ఉన్నారు.

# 13న దండోరా విజయ యాత్రకు తరలిరండి

**భీమదేవరపల్లి ఆగస్టు10 (నినాదం న్యూస్)**



ఎస్సీ వర్గీకరణ సాధించి ఢిల్లీ నుండి ఈనెల 13న హైదరాబాద్కు వస్తున్న ఎంఆర్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు మనస్వాగతం పలుకాలని ఎంఆర్పిఎస్ పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఎంఆర్పీఎస్ నియోజకవర్గ ఇంఛార్జీ మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళ అధ్యక్షురాలు జెపి లత, వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంద రాజు, హనుమకొండ జిల్లా ఎంఎస్పి అధ్యక్షులు బందారు సురేందర్, ఎంఆర్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతికుమార్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ సాధించి రాజ్యాంగ ఫలాలను మోసుకొస్తున్న మహనీయులు మంద కృష్ణకు మనస్వాగతం పలుకాలని పిలుపునిచ్చారు. స్వాగతం సందర్భంగా నిర్వహించే విజయ దండోరా యాత్రను మాదిగ ఉపకులాలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు నక్క సునీల్, కొలుగూరి అశోక్, నాయకులు మాడుగుల ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల కనుసన్నల్లోనే ఇసుక దందా...?

(మొదటి పేజీ తరువాయి..)



గండి పడుతున్నది. ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేయడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితంను ల్తానాబాద్ మండలం భూపతి పూర్ గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసి నిల్వచేసిన సుమారు 20 ట్రాక్టర్ల ఇసుకను తాహసిల్దార్ సీజ్ చేశారు. మరునాడే ఇసుకడంపు నుండి లారీ లోడు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. దీని బట్టి చూస్తే సుల్తానాబాద్ మండలంలో అక్రమ ఇసుక మాఫియా ఆగడాలు శృతి మించాయని తెలుస్తుంది. ఈ ఇసుక మాఫియాపై ప్రజా ప్రతినిధులు, అధికారులు కొరడా ఝులిపిస్తే తప్ప అక్రమాలు ఆగవని ప్రజలు,పలువురు అంటున్నారు.

## బదిలీపై వెళ్లిన సిబ్బందికి సన్మానం

**భీమదేవరపల్లి ఆగస్టు 10 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర ప్రభుత్వ వైద్యశాలలో బదిలీపై వెళ్లిన వైద్య సిబ్బందికి, బదిలీపై వచ్చిన సిబ్బందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రుబిన, రెహమాన్ లు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ విమల సుజాత వాణి రఫత్ ఉన్నిసా బేగం స్వరూప సుమతి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటి ఏకగ్రీవం

- నూతన అధ్యక్షునిగా ఓలం ప్రభు కిరణ్

**కేసముద్రం, ఆగస్టు 10(నినాదం న్యూస్)**
కేసముద్రం మండల కేంద్రంలోని గణపతి ఫంక్షన్ హాల్లో శనివారం జరిగిన కార్యక్రమంలో కేసముద్రం ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కమిటీని ఛాంబర్ సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వోలం ప్రభు కిరణ్, ప్రధాన కార్యదర్శిగా బోనగిరి ఉపేందర్, కోశాధికారిగా కోఠ్యూరు రమేష్, ఉపాధ్యక్షులుగా శ్రీరామ్ కిరణ్, సహాయ కార్యదర్శిగా కట్కూరి శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

